మిషన్ భగీరథ సర్వేను త్వరగా పూర్తి చేయాలి

భూపాలపల్లి అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు

సర్వే పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

గణపురం, జూన్ 21: మిషన్ భగీరథ ఇంటింటి సర్వేను ఆదివారం వరకు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఐబీ కాలనీలో మిషన్ భగీరథ సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో 11,472 ఇండ్లు సర్వే చేయాల్సి ఉందని, ఇప్పటి వరకు 9,012 ఇండ్లు సర్వే చేశామని, మిగిలినవి పూర్తి చేసి మిషన్ భగీరథ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీవో భాస్కర్, పంచాయతీ కార్యదర్శి విజయేందర్ ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ములుగు డిప్యూటీ డీఎంహెచ్‌వో క్రాంతికుమార్

రక్తపూతలు తీస్తున్న వైద్యసిబ్బంది

వాజేడు, జూన్ 21 : సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏటూరునాగారం ఐటీడీఏ డిప్యూటీ డీఎంహెచ్‌వో కోరం క్రాంతికుమార్ అన్నారు. మండలంలోని దూలపురం గ్రామంలో శుక్రవారం మలేరియా నిర్ధారణ పరీక్షలు స్థానిక వైద్య సిబ్బంది నిర్వహిస్తుండగా డిప్యూటీ డీఎంహెచ్‌వో సందర్శించి గ్రామస్తులకు సూచనలు చేశారు. అనంతరం వైద్య సిబ్బంది గ్రామస్తుల నుంచి రక్త నమూనాలు సేకరించారు. గ్రామంలో మురుగు కాలువలను గుర్తించి యాంటీ లార్వను పిచికారీ చేయించారు. వైద్యాధికారి మహేందర్, సబ్‌యూనిట్ అధికారి వాస నరసింహారావు, హెల్త్ సూపర్ వైజర్స్ ఖలీల్, కోటి రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ శేఖర్ పాల్గొన్నారు.

రేగులగూడెంలో ఫీవర్ సర్వే

రోగులను పరీక్షిస్తున్న వైద్యురాలు వైశాలి

మంగపేట, జూన్ 21 : మంగపేట పీహెచ్‌సీ పరిధి కోమటిపల్లి ఆరోగ్య ఉప కేంద్రంలోని రేగులగూడెం గొత్తికోయ గుంపులో శుక్రవారం వైద్యాధికారి వైశాలి బృందం ఫీవర్, సికిల్ సెల్ సర్వే నిర్వహించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. అలాగే గర్భిణులు, బాలింతలకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ గంగమ్మ, ఏఎన్ఎంలు స్వరూప, జయలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ రవితేజ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

మంగపేటలో వారాంతపు సంత ప్రారంభం

మంగపేట, జూన్ 21 : మండలకేంద్రంలో శుక్రవారం వారంతపు సంతను ఏర్పాటు చేశారు. పీహెచ్‌సీ రోడ్డులో ఇక నుంచి ప్రతీ శుక్రవారం సంత కొనసాగుతుందని పంచాయతీ కార్యదర్శి సురేశ్ తెలిపారు. మంగపేట పరిసర గ్రామాల ప్రజల సౌలభ్యం కోసం సంత ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

గిరిజనుల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి

జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్‌నాయక్

అధికారులతో మాట్లాడుతున్న హుస్సేన్ నాయక్

ములుగు, జూన్ 21 (నమస్తే తెలంగాణ) : గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పిస్తూ గిరిజన హక్కుల పరిరక్షణకు అధికారులు కృషి చేయాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్‌నాయక్ అన్నారు. శుక్రవారం ఆయన ములుగులో పర్యటించగా ముందుగా జాకారం వైటీసీ వద్ద ఏర్పాటు చేసిన గిరిజన యూనివర్సిటీ తాత్కాలిక క్యాంపస్‌ను పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్‌కు చేరుకోగా కలెక్టర్ టీఎస్ దివాకర, ఎస్పీ శబరీష్, డీఎఫ్‌వో రాహుల్ కిషన్‌జాదవ్ స్వాగతం పలికారు. అధికారులతో నిర్వహించిన సమావేశంలో హుస్సేన్‌నాయక్ మాట్లాడారు. గిరిజనుల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటును అందించేందుకు ప్రణాళికలు తయారు చేయాలన్నారు. మౌలిక వసతులు మెరుగుపర్చి యువతకు ఉపాధి కల్పించాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎస్టీ కమిషన్ సూచనల మేరకు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. పరిశ్రమలను నెలకొల్పే వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. సమావేశంలో ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా, అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, ఐటీడీఏ ఏపీవో వసంత రావు, డీఎంహెచ్‌వో డాక్టర్ అల్లెం అప్పయ్య, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అటవీ హక్కుల చట్టాలు అమలు కావడం లేదని ఫిర్యాదు

హుస్సేన్‌నాయక్‌కు ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కొర్స నర్సింహమూర్తి అటవీ హక్కుల చట్టాలు అమలు కావడం లేదని దరఖాస్తును అందించారు. ములుగుకు వచ్చిన హుస్సేన్‌ను కలిసి సమస్యను వివరించారు. ఎల్‌టీఆర్ చట్టాన్ని అధికారులు అమలు చేయడం లేదని, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కోర్టు పనిచేయకపోవడం వల్ల వేలాది భూములు అన్యాక్రాంతమవుతున్నాయన్నారు. పెసా చట్టం ద్వారా గిరిజనులకు సంక్రమించిన స్వయం నిర్ణయాధికారం ఏజెన్సీలో చెల్లడంలేదన్నారు. షెడ్యూల్డ్ ఏరియా స్థానిక సంస్థల ఎన్నికల్లో రొటేషన్ విధానంతో పదవులు గిరిజనేతరుల అస్తగతం అవుతున్నాయని తెలిపారు. షెడ్యూల్ ప్రాంతంలో రొటేషన్ విధానాన్ని రద్దు చేయాలని హుస్సేన్‌నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. ఐటీడీఏలలో రాజకీయ జోక్యం లేకుండా బలోపేతం చేయాలని కోరారు.

గుడుంబాను పూర్తిగా నిర్మూలిస్తాం

- నిబంధనలు అతిక్రమిస్తే రూ.2 లక్షలు జరిమానా
- భూపాలపల్లి ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్

కాటారం : బెల్లం పానకాన్ని వెలికి తీస్తున్న డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, లింగాచారి

భూపాలపల్లి రూరల్, జూన్ 21 : జిల్లాలో నాటుసారా తయారీ, అమ్మకాలను పూర్తిగా నిర్మూలించేందుకు చర్యలు చేపడుతున్నామని ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ అన్నారు. జిల్లాలో మూడు నెలల్లో తయారీ, అమ్మకాలను పూర్తిగా నిర్మూలించడానికి శుక్రవారం భూపాలపల్లి ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, కాటారం డీఎస్పీ, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ లింగాచారి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఏక కాలంలో సుమారు 100 మందికి పైగా పోలీస్, ఎక్సైజ్ సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ పాత నేరస్తులను తహసీల్దార్ల వద్ద బైండోవర్ చేస్తున్నామన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారి నుంచి రూ.2 లక్షలు జరిమానా వసూలు చేయనున్నట్లు చెప్పారు. గుడుంబా తయారీ, అమ్మకాలను అరికట్టడానికి పోలీస్, అటవీ, రెవెన్యూ అధికారుల సహాయం తీసుకుంటున్నామని చెప్పారు. జిల్లాలో ఇంటెలిజెన్స్ వ్యవస్థను మెరుగుపరుచుకొని తయారీ ప్రాంతాల సమాచారం సేకరించి దాడులు నిర్వహిస్తున్నామని తెలిపారు. కొద్ది రోజుల నుంచి దాడులు చేయడం వల్ల తయారీదారులు బెంబేలెత్తుతున్నారని వివరించారు. గుడుంబా తాగడం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. శుక్రవారం ఉదయం నుంచి జిల్లాలోని నాటు సారా తయారీ, అమ్మకాల ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించి 31 కేసులు నమోదు చేసి, 28 మందిని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. దాడుల్లో భూపాలపల్లి ఎక్సైజ్ సీఐ రమ్య, డీటీఎఫ్ సీఐ రాజ సమ్మయ్య, ములుగు సీఐ సుధీర్, ఎస్సైలు కిష్టయ్య, రబ్బానీ, లింగయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

సూచనలిస్తున్న ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా

హాస్టళ్లను తనిఖీ చేసిన ఐటీడీఏ పీవో

ములుగురూరల్, జూన్ 21 : ములుగు జిల్లా కేంద్రంలోని ఎస్టీ బాలికల, బాలుర హాస్టల్‌తో పాటు జగ్గన్నపేట బాలిక ఆశ్రమ పాఠశాల, వెంకటాపురం మండలం రామాంజాపూర్ ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఐటీడీఏ పీవో చిత్రా మిశ్రా శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్, పాఠశాలల్లో లైట్లు, ఫ్యాన్ల ఏర్పాటుతో పాటు ఎలక్ట్రికల్ పనులు ఉంటే మరమ్మత్తు చేయాలన్నారు. కిచెన్ షెడ్ మరమ్మత్తు, వరండా ప్యాచ్ వర్క్, ర్యాంప్‌లు, మరుగుదొడ్లు పనులు, లీకేజీలు త్వరగా చేయించాలని ఆదేశించారు. పారిశుధ్యం లేకుండా చూడాలని, ఆట స్థ లం, పాఠశాల ప్రదేశాన్ని చదును చేయించాలని సూచించారు. ఐటీడీఏ ఏతః దేవిశ్రీ, సహాయ గిరిజ నాభివృద్ధి అధికారి దేశిరామ్ ఉన్నారు.

స్పోర్ట్స్ స్కూల్‌తో ప్రవేశాలకు పోటీ పరీక్షలు

మహదేవపూర్/ గణపురం/ భూపాలపల్లి రూరల్, జూన్ 21 : స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశాలకు పోటీ పరీక్షలు నిర్వహించనున్నట్లు మహదేవపూర్, గణపురం, భూపాలపల్లి ఎంఈవో కోడెపాక రఘుపతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించే హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్‌లో 4వ తరగతిలో ప్రవేశాలకు మండల స్థాయిలో ఎంపికలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇక్కడ ప్రతిభ కనబర్చిన వారిని జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు పంపించనున్నట్లు తెలిపారు. ఆధార్, స్టడీ, కమ్యూనిటీ, సర్టిఫికెట్స్‌తో ఈ నెల 25లోగా ఎమ్మార్సీ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. వివరాలకు కార్యాలయాల్లో సంప్రదించాలని సూచించారు.

అసాంఘిక శక్తులకు ఆశ్రయమివ్వొద్దు

ఏటూరునాగారం, జూన్ 21 : మండలంలోని గూడేలు, పల్లెల్లోని ప్రజలు అసాంఘిక శక్తులకు ఆశ్రయమివ్వొద్దని సీఐ అనుముల శ్రీనివాస్ అన్నారు. కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో భాగంగా ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు శుక్రవారం ఆయన ఎస్సై తాజుద్దీన్‌తో కలిసి భూటారం గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మలేరియా, ఇతర జ్వరాలపై జాగ్రత్తగా ఉండాలన్నారు. మందులు, సోలార్ లైట్లు, ఇతర కనీస అవసరాలు తీర్చేందుకు తమవంతు కృషి చేస్తామన్నారు. కొత్త వ్యక్తులు గూడేలకు వస్తే వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలని సూచించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, విద్యావంతులు కావాలన్నారు.

టీచింగ్ పోస్టులకు దరఖాస్తులు

ములుగురూరల్, జూన్ 21 : వెంకటాపూర్ మండలకేంద్రంలోని ములుగుకు చెందిన తెలంగాణ మైనార్టీ గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న టీచింగ్ పోస్టులకు మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ప్రేమలత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంగ్లిష్, మాథ్స్, జువాలజీ పోస్టుల్లో ఒక్కరి చొప్పున అర్హత ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ నెల 25 సాయంత్రం 5గంటలకు ములుగు మైనార్టీ శాఖ కార్యాలయంలో విద్యార్హత జిరాక్స్ కాపీలు అందజేయాలని సూచించారు. వివరాలకు 99086 28891ను సంప్రదించాలన్నారు.

నేడు సబ్ డివిజన్‌లో విద్యుత్ అంతరాయం

కాటారం, జూన్ 21 : కాటారం సబ్ డివిజన్ పరిధిలో శనివారం విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏడీ నాగరాజు తెలిపారు. వల్లెంకుంట, తాడిచెర్ల 13 కేవీ విద్యుత్ లైన్లలో చెట్టు కొమ్మలు తొలగించడంలో భాగంగా ఉదయం 8 నుంచి 11 గంటల వరకు ధన్వాడ, గంగారం, దామెరకుంట సబ్ స్టేషన్లకు, మల్హార్ మండలంలోని కొయ్యూరు సబ్ స్టేషన్లకు విద్యుత్ సరఫిరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

కుట్టు శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మల్హార్, జూన్ 21 : మండలంలోని మల్లారం గ్రామంలో మహిళా శక్తి కుట్టు శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మల హల్‌రావు అన్నా రు. శుక్రవారం ఆయన కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ ప్రకాశ్‌రావు, మాజీ జడ్పీటీసీ గోనె శ్రీనివాస్‌రావు, ఎంపీడీవో శ్యామ్‌సుందర్, ఏపీవో కమల, సీసీ రతన్‌సింగ్, వీవోలు అంజలి, శ్రీదేవి, దుర్గ, మహిళా సంఘ సభ్యులు, స్వశక్తి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

జీపీ సిబ్బందికి భద్రత పరికరాల పంపిణీ

టేకుమట్ల, జూన్ 21 : మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ సిబ్బందికి సేఫ్టీ టూల్స్ (భద్రత పరికరాలు)ను శుక్రవారం ఎంపీవో సురేశ్, కార్యదర్శి సాంబశివుడు, ఎంపీటీసీ ఆది సునీతా రఘు అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ జీపీ సిబ్బందితో పని చేయడంతో పాటు వారి భద్రతను కూడా దృష్టిలో ఉంచుకుని డీపీవో ఆదేశాల మేరకు గ్లౌస్, పారలు, పంజాలు, సోప్స్, మాస్కులు అందజేశారు. ప్రతి నెలా 1న సోప్స్, మాస్కులు అందజేయనున్నట్లు వారు చెప్పారు.

కలెక్టర్, ఎస్పీని కలిసిన జ్వాలా ట్రస్టు బృందం

మంగపేట, జూన్ 21 : ఇటీవల ములుగు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన దివాకర, ఎస్పీ డాక్టర్ శబరీష్‌ను శుక్రవారం మంగపేటకు చెందిన జ్వాలా చారిటబుల్ ట్రస్టు బృందం మర్యాద పూర్వకంగా కలిసింది. మంగపేటలో నిర్మించాల్సిన బస్టాండు, పబ్లిక్ టాయిలెట్లపై వారు కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ట్రస్టు చైర్మన్ నరేశ్, ప్రధాన కార్యదర్శి మునిగాల రాకేశ్, ట్రస్ట్ గౌరవ సలహాదారులు కొలగట్ల నరేశ్‌రెడ్డి, రాజేశ్, కార్యవర్గ సభ్యులు బన్నీ, గోలి నరేశ్ పాల్గొన్నారు.

పలిమెల జీపీ రికార్డుల పరిశీలన

పలిమెల, జూన్ 21 : మండలంలోని పలిమెల గ్రామపంచాయతీ రికార్డులను డీపీవో నారాయణ రావు శుక్రవారం తనిఖీ చేశారు. అనంతరం, నర్సరీ, పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు. సెగ్రిగేషన్ షెడ్‌ను పరిశీలించి ఎరువు తయారు చేసి హరితహారం మొక్కలకు వినియోగించాలని సూచించారు.

నీట్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

ములుగు రూరల్ : కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

ములుగురూరల్ / ఏటూరునాగారం, జూన్ 21 : నీట్ పరీక్ష లీకేజీపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా చేపట్టారు. ములుగులో కలెక్టరేట్ ఎదుట విద్యార్థి సంఘాల నాయకులు, ఏటూరునాగారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కార్యాలయ ఏవోకు విద్యార్థి సంఘాల నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు రత్నం ప్రవీణ్, రవి, కుమ్మరి సాగర్, కాంగ్రెస్ ఏటూరునాగారం మండల అధ్యక్షుడు చిటమట రఘు మాట్లాడారు. నీట్ పరీక్ష లీకేజీపై తక్షణమే ప్రధాని నరేంద్రమోదీ స్పందించి నిందితులపైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. పరీక్షకు ఒక రోజు ముందే బీహార్, గుజరాత్, హర్యానా రాష్ట్రాల్లో ఒక్కో విద్యార్థి నుంచి రూ.10లక్షలు తీసుకొని పేపర్లను లీక్ చేయడం దారుణమన్నారు. అరుగురు విద్యార్థులకు 730 మార్కులకు 720 రావడమేంటని, వారంతా ఒకే పరీక్షా కేంద్రానికి చెందిన వారు కావడం అనుమానాలకు తావిస్తుందన్నారు. రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే నీట్ పరీక్షను రద్దు చేయాలని ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్రాన్ని కోరినా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవాడం లేదన్నారు. మళ్లీ నీట్ పరీక్షను రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే విద్యార్థులు, నిరుద్యోగులను ఐక్యం చేసి పార్లమెంట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజయ్, శివ, రాహుల్, రాకేశ్, కాంగ్రెస్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ ఖలీల్ ఖాన్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చెన్నూరు బాలరాజు, టౌన్ అధ్యక్షుడు ఎండీ సులేమాన్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్, పాల్గొన్నారు.

అగ్రిలీడ్ అసోసియేషన్‌తో రైతులకు మెరుగైన సేవలు

ఫర్టిలైజర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరావు

రేగొండలో అగ్రిలీడ్ వెల్ఫేర్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న తిరుపతిరావు

రేగొండ, జూన్ 21 : జిల్లా అగ్రిలీడ్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఎన్‌జీవో) సంస్థ ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందిస్తున్నట్లు జిల్లా ఫర్టిలైజర్స్ అండ్ సీడ్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సిరికొండ తిరుపతిరావు అన్నారు. మండలకేంద్రంలో శుక్రవారం జిల్లా కార్యాలయాని తిరుపతిరావుతో పాటు జిల్లా వ్యవసాయ అధికారి విజయ్‌భాస్కర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, యంత్రాలు సరఫరా చేయనున్నట్లు తెలిపారు. సంస్థ ఆధ్వర్యంలో వివిధ కంపెనీల డిస్ట్రిబ్యూషన్ డీలర్‌షిప్ తీసుకోవడం వల్ల రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు తక్కువ ధరకు లభిస్తాయన్నారు. సంస్థ ప్రారంభం సందర్భంగా రూ.20లక్షల విలువైన 5311 రకం మిరుప విత్తనాలు ప్రతి రైతుకు 100 గ్రాములు ఉచ్చితం ఇస్తున్నట్లు చెప్పారు. సంస్థలో రైతులు సభ్యులుగా చేరడానికి రూ.10 వేలు చెల్లించాలన్నారు. ఇప్పటివరకు 165 మంది సభ్యులుగా చేరారని, జూలై 10 వరకు సభ్యులుగా చేరే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి సంజీవరావు, మండల వ్యవసాయ అధికారి వాస్‌దేవారెడ్డి, డీలర్ల సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు కొల్లూరి రాజేశ్వర్‌రావు, యాంసాని వెంకన్న, ప్రధాన కార్యదర్శి అశోక్, కోశాధికారి క్రాంతి, రేగొండ, చిట్యాల మండలాల అధ్యక్షులు వడ్లకొండ మల్లికార్జున్‌గౌడ్, సత్యం, పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్‌రావు, నాయకులు నాయినేని సంపత్‌రావు, మోడెం ఉమేశ్‌గౌడ్, మైస భిక్షపతి, కేసిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, రవీందర్ రెడ్డి, లింగంపెల్లి ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

భూపాలపల్లిలో ఉరుములు మెరుపులతో భారీ వర్షం

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కురుస్తున్న భారీ వర్షం

కృష్ణ కాలనీ, జూన్ 21: భూపాలపల్లి పట్టణంలో శుక్రవారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. ఇన్ని రోజులు ఉక్కపోతతో ఇబ్బందులు పడిన ప్రజలు వర్షంతో కొంత ఉపశమనం పొందారు. రాత్రి వరకు వర్షం పడుతూనే ఉండడంతో రోడ్లన్నీ వరదతో నిండిపోయాయి. అలాగే జిల్లా కేంద్రంలోని సీఎంఆర్ పెట్రోల్ పంప్ వద్ద పిడుగు పడి 11 కేవీ వైరు తెగిపోయింది. దీంతో బాంబులగడ్డ, సీఆర్ నగర్ కాలనీలో కరెంటుకు అంతరాయం కలిగింది.

భూ సమస్యలు పరిష్కరిస్తాం : ఆర్డీవో

మల్హార్, జూన్ 21 : ఆబాది భూమికి సంబంధించిన భూ పరిహారం చెల్లింపు సమస్యలను పరిష్కరిస్తామని భూపాలపల్లి ఆర్డీవో మంగీలాల్ అన్నారు. జెన్కో ఆధ్వర్యంలో చేపడుతున్న బొగ్గు గనుల తవ్వకాల్లో కాపురం గ్రామంలో ఆబాది భూమిని 15 మంది కోల్పోగా నిర్వాసితులకు నష్ట పరిహారం అందలేదు. ఆరు సంవత్సరాలుగా బాధితులు అధికారుల చుట్టూ తిరగడంతో ఎట్టకేలకు శుక్రవారం ఆర్డీవో కాపురం గ్రామంలో పర్యటించారు. వివరాలు సేకరించి త్వరలో నష్ట పరిహారం అందిస్తామని నిర్వాసితులకు తెలిపారు. ఆయన వెంట తహసీల్దార్ రవికుమార్, జెన్కో సిబ్బంది ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

గోవిందరావుపేట : యోగా ఆసనాలు వేస్తున్న 5వ బెటాలియన్ అధికారులు, సిబ్బంది

గణపురం : ఉపాధి కూలీలతో కలిసి యోగా చేస్తున్న డీఆర్డీవో నరేశ్

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

ములుగు రూరల్ : జిల్లా కోర్టులో యోగాసనం వేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్‌వీపీ సూర్య చంద్రకళ

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్ : అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ములుగు, జయశంకర్ జిల్లాల వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు జిల్లా కార్యాలయాల్లో విద్యార్థులు, అధికారులు ఆసనాలు వేశారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి ఇల్లందు క్లబ్‌హౌస్‌లో ఆయూష్, వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా వేడుకలకు అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా కోర్టు ప్రాంగణంలో ప్రధాన న్యాయమూర్తి నారాయణబాబు, సీనియర్ సివిల్ జడ్జి కే జయరాంరెడ్డి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్ రామచంద్రరావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అఖిల, జీఎం కార్యాలయంలో సింగరేణి ఏరియా జీఎం సయ్యద్ హబీబ్ హుస్సేన్, ఏరియా అధికార ప్రతినిధి అజ్మీరా తుకారాం, బీజేపీ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి పాల్గొన్నారు. అలాగే ములుగు జిల్లా కోర్టులో ప్రధాన న్యాయమూర్తి ఎస్‌వీపీ సూర్య చంద్రకళ, అటవీ శాఖ కమ్యూనిటీ హాల్‌లో డీఎంహెచ్‌వో అల్లెం అప్పయ్య, ఆయూష్ కన్వీనర్ సారంగపాణి, జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యోగా గురువు రాంబాబును శాలువాతో సన్మానించారు. గోవిందరావుపేట మండలంలోని చల్వాయి 5వ పోలీస్ బెటాలియన్‌లో తెలంగాణ స్పెషల్ 5వ బెటాలియన్ ఇన్‌చార్జి కమాండెంట్ శివప్రసాద్ రెడ్డి పాల్గొని యోగాసనాలు వేశారు.

మహదేవపూర్ : ఎల్కేశ్వరంలో ఉపాధి పని ప్రదేశంలో యోగా చేస్తున్న కూలీలు

భూపాలపల్లి రూరల్ : జ్యోతి ప్రజ్వలన చేసి యోగాను ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

ఏటూరునాగారం : జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

కృష్ణకాలనీ : నివాళులర్పిస్తున్న మున్సిపల్ వైస్‌పర్సన్ వెంకటరాణి, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు

జయశంకర్‌కు నివాళి

- ములుగు, జయశంకర్ జిల్లాల్లో వర్ధంతి
- హాజరైన ప్రజా ప్రతినిధులు, అధికారులు

మల్హార్ : సార్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న విద్యార్థులు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్ : ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్‌సార్ వర్ధంతిని శుక్రవారం ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో నిర్వహించారు. వివిధ రాజకీయ పార్టీల నేతలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు సార్ విగ్రహాలు, చిత్ర పటాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన పోరాటాలు మ